## చిట్టూరెడ్డి సూర్యకుమారి

# ఎలక్షన్లు బాబోయ్ ఎలక్షన్లు



తూర్పు తెల్లబడింది.

అలారం గణగణమని కొట్టకముందే తొలి సంధ్య వచ్చినంత మెత్తగా కళ్లు తెరిచింది సునీల.

తనను పెనవేసుకుని గాఢనిద్రలో వున్న భర్తకు ఎక్కడ మెలుకువ వస్తుందోనని నిద్రలో కదిలినట్లుగా మెల్లిగా దూరమై పడకపై నుంచి లేచి పిల్లల గదిలోకి వెళ్లింది, లైటు వేసింది, లైటు కాంతిలో 'ఈశ' కనురెప్ప కదిలించింది.

క్వార్టర్లీ పరీక్షలు రాత్రి ఆలస్యంగా పడుకున్నా పరీక్ష బెంగతో కలత నిద్రలో వున్న కూతుర్ని చూస్తూంటే కడుపు తరుక్కుపోయింది.

“అమ్మలూ?” అని పిలుస్తూ చెంపను మృదువుగా నిమురుతూ లేపింది.

ప్రక్క మంచంలో గాఢనిద్రలో వున్న కొడుకు ప్రక్కన కూర్చుని వాడ్ని లేపుదామా, వద్దా అన్నట్లు సంశయిస్తూ జుట్టు సరిచేస్తూండి పోయింది.

అక్క పాఠం పెద్దగా చదువుతుంటే గబుక్కునలేచి చల్లటి నీటితో ముఖం కడుక్కొని వచ్చాడు.

అప్పటినుంచి సునీలకు వూపిరి సలపనంత పనివుంటుంది.

* * *

ఆరోజు సాయంకాలం సునీల భర్త జనార్దన్ ముఖం మాడ్చుకుని ఇంట్లోకి వచ్చి వుస్సూరన్నట్లు కుర్చీలో కూర్చున్నాడు.

“అలా వున్నారేం?” అంటూ సునీల మంచినీళ్ల గ్లాసు అందించింది. ఒక్క గుక్కలో నీళ్లు తాగి గ్లాసు తిరిగి యిస్తూ

“ట్రాన్స్‌ఫర్, వచ్చిందోయ్” అన్నాడు భార్య ముఖంలోకి చూస్తూ...

“ట్రాన్స్‌ఫరా!” ఎవ్వరికి!

“భార్య మాటకి నవ్వలేక నవ్వుతూ మనకే ...” అన్నాడు

“ఈ ఊర్లోకి వచ్చి సంవత్సరం కూడా కాలేదు...” అప్పుడే ఏం ట్రాన్స్‌ఫర్?... ఏ వూరు వేశారు.”

“పాల్వంచ?”

ఆ వూరు ఎక్కడ వుందో సునీలకు తెలియదు.

“ఖమ్మం జిల్లా? భద్రాచలం దగ్గర “అది తెలంగాణా ప్రాంతం కదా? మనం వుంది, రాయలసీమలో... బదిలీ అంటే మాటలా, అదీ సంవత్సరం మధ్యలో స్కూళ్లు మారడం పిల్లల చదవు దెబ్బ తింటుంది, ట్రాన్స్‌ఫర్ రద్దు కోసం ప్రయత్నించకూడదూ”

“పిచ్చిదానా? హైదరాబాద్ వెళ్లి వాళ్ల కాళ్ళు పీళ్లచేతులు పట్టుకోవడమే కాదు, వేలకువేలు డబ్బు యిచ్చుకోవాలి. ఒక ట్రాన్స్‌ఫర్‌కి ముప్ఫయివేలు ముడుపు చెల్లించుకోవాలి. ఇవ్వగలవా” నీరసంగా అన్నాడు.

“అంత డబ్బు వుంటే ఈ ఉద్యోగాలు చేసే కర్మ పట్టేదికాదు ఒక దగ్గర కాలుమీద కాలు వేసుకుని దర్జాగా ఇంటి దగ్గరే వుండి పిల్లల్ని చదివించుకునేవాళ్లం...” సునీల గా ంగా నిట్టూర్చి, సామాను కట్టుకునే ప్రయత్నం చెయ్యాలి. ఇప్పుడే ప్రాణం అలసిపోయినట్లుంది” అంటూ ఇంట్లోకి వెళ్లింది.

* * *

“ఎలక్షన్లు వచ్చాయి. మళ్లీ పాత పార్టీ గద్దెక్కింది. పాత పార్టీ మీద నమ్మకం వుంచి ఓటు వేశాం. ఈసారైనా ఏదో చేయకపోతారా” అన్న ఆశతో పాపం పిచ్చి ప్రజ ఎదురుచూడసాగారు.

“సిమెంటు బస్తా ఖరీదు డెబ్బయి రూపాయలు.. ఇక ఇల్లేం కట్టుతాం” పేపరు చదివి వినిపిస్తున్న రంగారావు భార్యతో అన్నాడు.

“ఇల్లు దాకా వెళ్లారు? అమ్మాయి పెళ్లి చేస్తే ఇల్లు కట్టినంత అదృష్టం...” తిలకం అంది.

రంగారావు గవర్నమెంటు వుద్యోగంలో వున్నాడు.

ఇద్దరు కొడుకులు ఒక్క కూతురు ఆరతి.

“ఆ పనిమీదే వున్నాను. ఎంత కట్నం ఇస్తే అంత ఖరీదైన అల్లుడు వస్తాడు...” అంటూ మళ్లీ పేపర్లోకి తలదూర్చాడు. మధ్యమధ్య పెద్దగా చదువుతూ భార్యకు వినిపిస్తు న్నాడు.

వారిని చూచిన వాళ్లు ఇంత వయస్సు వచ్చాకా కూడా ఎంత అన్యోన్యంగా వున్నారు? పెళ్లాం అంటే ఎంత ప్రేమ వోపిగ్గా పేపరు చదివి వినిపిస్తారు కదా అని ఆశ్చర్యంగా చెప్పుకుంటారు.

అసలు జరిగిన విషయమేమంటే?..

రంగారావు లేస్తూనే ముఖం అయినా కడుక్కోకుండా పేపరు పట్టుకుని కూర్చుంటాడు. సాయంకాలం ఆఫీసు నుంచి వస్తూ ఏదో పుస్తకం తెచ్చుకుంటాడు.

పొద్దున పేపర్లోకి , సాయంకాలం పుస్తకంలోకి తలదూర్చే మొగుణ్ని చూస్తే పెళ్లయిన కొత్తలో తిలకానికి వళ్లు మండేది.

కాలక్షేపానికి కొదవలేదు కదా పెళ్లెందుకు చేసుకున్నారు అంటూ ఒకరోజు భర్తని నిలదీసి అడిగింది తిలకం.

“ఎప్పుడు దేనితో కాలక్షేపం చేయాలో అప్పుడు దానితో కాలక్షేపం చేస్తేనే అందం. పొద్దున న్యూస్ పేపర్, విజ్ఞానానికి సాయంకాలం పుస్తకం, రాత్రికి భార్యను చదవాలి. ఇదీ వరస. అని చెప్పినా ఆ రోజు నుంచి ఏపని చేస్తున్నా చదువుతున్నా భార్య దగ్గరకు వచ్చినప్పుడు ఆమెను గమనించేవాడు.

పేపరు చదువుతున్నప్పుడు తిలకం వచ్చి దగ్గర్లో కూర్చుని బియ్యమో పప్పులో శుభ్రం చేసుకుంటుంటే ఆమెతో మాట్లాడుతున్నట్లుగా పేపర్లో విషయాలు పైకి చదివేవాడు. అదే అలవాటైపోయింది.

ఒక్కొక్కసారి ఇద్దరూ రాజకీయాల గురించి చర్చించేవారు. ఆ చర్చ వాదనలలోకి దిగేది.

వారి పెద్దబ్బాయి ఇంజనీరు, చిన్నవాడు మెడిసిన్‌లో చేరాడు.

వారిద్దరూ కలిసి ప్లాను వేసుకున్నారు. ఆయన రిటైర్ అయ్యేలోపున పిల్లల చదువులు, అమ్మాయి పెళ్లి పూర్తి కావాలనుకున్నా, పెద్ద చదువులు భారమే అయినా, లక్షలకు లక్షలు పోసి సీట్లు కొనుక్కుంటున్న సమయంలో

**ఈ సామాన్య సమస్యలు తీర్చేవారు కడతేర్చే ప్రజాప్రతినిధులు ఎక్కడా! వారి పనేమిటి! కాస్తవారిని సమీపించి చూస్తే వారందరూ ఉద్యోగస్తుల బదిలీలు కాంట్రాక్టర్‌ల పర్మిట్లు శాంక్షన్ చేయించడంలో లేదు**

స్వయం కృషితో సీటు సంపాదించుకున్న వాళ్లని చదివించకుండా వుండలేకపోయాడు.

జీతం రాళ్లు వచ్చేంతవరకూ సర్దుకుపోవాలి అని తిలకం ధైర్యం చెప్పింది.

కాలం కలిసివచ్చి ఆరతి అందచందాలకు మెచ్చి ఓ ఇరవైవేల రూపాయలకు సర్దుకుపోతాం అని చెప్పి ఆరతిని వివాహం చేసుకున్నాడు అనిల్.

రంగారావు, జి.యఫ్, పి.యఫ్‌కు అప్లై చేశాడు. ఆ డబ్బురాగానే ఆరతికి కట్నం క్రింద ఇద్దాం అనుకున్నాడు.



పెళ్లయితే ఘనంగానే చేశాడు కాని అనుకున్న సమయానికి డబ్బు అందనందున కట్నం ఇచ్చుకోలేకపోయాడు.

"కట్నంగా ఇస్తానన్న డబ్బు ఇస్తే కాని నిన్ను తీసుకు రావద్దన్నారు, ఇందులో నేను నిస్సహాయుడ్ని అంటూ ఆరతి గుండెలపై తలవాల్చిన భర్త అనిల్‌ను మౌనంగా చూస్తుండిపోయింది.

ఆరతి మొట్టమొదటిసారిగా ఆలోచించసాగింది.

ఆనాడు కన్యాశుల్కం వున్నప్పుడు ఈరోజు కట్నం యిస్తున్నప్పుడు అన్యాయం జరిగింది. జరుగుతుంది. ఒక్క ఆడవాళ్లకే. ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారు. ప్రజలను బాధిస్తున్న ఈ సమస్యలను దురాచారాలను కూకటి వ్రేళ్లతో పెకిలించి కాల్చే ప్రయత్నం కాని తలపుకాని ఎవరికి కలగనందుకు దిగ్భ్రాంతి చెందింది.

ఓటు వేసిన ఓటర్ పన్ను భారంతో; నిత్యావసరాలు అందుబాటులో లేక అలమటించి పోతుంటే ఓటుతో గద్దె ఎక్కి జనాభా పెంచేస్తున్నారని రాజధానిలో కూర్చుని గాలిలో వార్తలు ప్రసారం చేస్తుంటే అదీ నిజమే తప్పు మనదే అనిఅనుకున్నారు పాపం ప్రజలు.

పెంచిన కరువు బత్తెంతో తృప్తి చెందారు, కాని కరువు బత్తెం పెంచినా మరునాడే ధరలు పెరగడం జీతంతోపాటు ధరలు పెరగడం తెగని సమస్య అయిపోయింది.

ఈ సామాన్య సమస్యలు తీర్చేవారు కడతేర్చే ప్రజా ప్రతినిధులు ఎక్కడ! వారి పనేమిటి! వారు చేస్తున్నదేమిటి! కాస్త వారిని సమీపించి చూస్తే వారంధరూ ఉద్యోగస్తుల బదిలీలు, కాంట్రాక్టర్ల పర్మిట్లు శాంక్షన్ చేయించడంలో తీరికచిక్కడంలేదు పాపం. ప్రజల అవసరాలు ఏమిటో వారి సమస్యలేమిటో చూసే తీరిక లేదు వారికి. చిక్కిన పదవులు ఎలా నిలబెట్టుకోవాలో మరి వచ్చే ఎలక్షన్లో నిలబడటానికి కావలసిన లక్షలు కూడబెట్టుకోవటంలో పదవి పోతే పదవి కోసం మరో పార్టీ పెట్టాలంటే అబ్బో ఎన్ని సమస్యలు ఆ సమస్యల్లో పాపం వారికి ప్రజల గురించి ఆలోచించే సమయం ఎక్కడిది!

డబ్బు రాజ్యమేలుతోంది. లంచగొండితనం హెచ్చుపెరిగిపోయింది. రికమెండేషన్లు నల్లబజారు గాంధీ టోపీలకు, ఖద్దరు బట్టకే మరోరూపం మరో పేరు తెచ్చిన నాయకులతో విసిగిపోయిన ప్రజలు ఈ ప్రభుత్వం ఈ ప్రతినిధులు మారిపోవాలి, మనిషి మనిషి హక్కును కాపాడే కొత్త జీవితానికి పునాది వేసే నాయకుడు కావాలి, అనుకున్న ప్రజలు.

ఓటుకు వున్న హక్కును మరో మారు నిరూపించారు. కొత్త నీరు వెల్లువగా వచ్చి పాతనీరు కొట్టుకుపోయిన సందర్భంలో ప్రజలు పండుగ జరుపుకుంటున్న రోజుల్లోనే సంవత్సరం కాకముందే తెలంగాణా నుంచి సర్కారు జిల్లాకి బదిలీ అయిన ఆర్డర్లు చూసి జనార్దన్ హతాశుడైపోయాడు.

సునీల హే! భగవాన్ అంటూ వున్నచోటనే

కరుచుకుపోయినట్లు కూర్చుండిపోయింది.

ఆస్తులు లేవు. భర్త లంచాలు తీసుకోడు. లంచాలు యిచ్చి వున్న చోటనే ఆరేసి సంవత్సరాలు వుండిపోడు. లంచం తీసుకోడు కనుకనే ఇప్పుడు పైవారు వారికి డబ్బు అవసరమైనప్పుడు ఇచ్చిన వాడ్ని కోరుకున్న స్థలంలోవేసి జనార్దన్‌లాంటి నిజాయితీపరుడ్ని అవసరానికి స్టెప్నిలా వాడుకుంటున్నారు.

ఆర్థిక యిబ్బందులు పెద్దవాళ్ల విషయాలు కాని కేవలం చదువుపైనే భవిష్యత్తుకు బంగారు బాటవేసుకునే తనలాంటి వారి సంగతేమిటి! పసివాళ్ల సంవత్సరం సంవత్సరానికి స్కూళ్లు మారితే మానసికసంగా దెబ్బతింటే!....'

మరి ఆలోచనలు ముందుకుపోనీక భారమంతా భగవంతునిపై వేసి పాకింగ్ విషయం ఆలోచించసాగింది.

కొత్త ప్రభుత్వం వచ్చింది ఏదో జరుగుతుంది. మరేదో అవుతుందని బీదా బిక్కి కాచుకుని వున్నారు. సునీల పనిమనిషి 'ఓలమ్మో'? రెండు రూపాయలకి కిలోబియ్యం సంబరంగ పనిలోకి వచ్చి అడ్వాన్సుతీసుకుని పోయి ఒక్క సారిగా పదిహేను కిలోల బియ్యం తెచ్చి ఇంట్లో పోసుకుని మురిసిపోయింది.

మరునాడు మొగుడిచ్చిన కూలి డబ్బులతో నడుంవూపుకంటూ బజారు సరుకుల కోసం వెళ్ళిన ప్రాణంలేని మనిషిలా తిరిగివచ్చింది.

మాంసాహారం, శాకాహారం రెండు కొనలేని సామాన్య మానవుడు కూర పప్పు, పులుసు, గిద్దెడు పప్పుతో ఇంటిల్లపాది కమ్మగా పప్పుచారు అన్నం తింటారు. రెండు రూపాయలకు బియ్యం కొనుక్కుని ఎనిమిది రూపాయలకు పప్పు— ఇరవై రూపాయలకి నూనె, కొనుక్కోలేక నోరెళ్ల పెట్టారు.

పేద వారే అయినా వట్టి బియ్యాన్ని బొక్కలేరుగా— ఆవిషయం ప్రభుత్వం ఆలోచించదేం?

రంగారావు ప్రావిడెంట్ ఫండ్ తీసి కూతుర్ని అత్తవారింటికి పంపే ప్రయత్నంలో వుండగానే వుద్యోగ కాలపరిమితి 55 సంవత్సరాలేనన్న వార్తవురుము వురవకనే పిడుగులా రంగారావు పై పడింది.

55 సంవత్సరాలే అయితే అతను ఉద్యోగంలో వుండేది ఒక నెల మాత్రమే!!

30 రోజుల్లో కూతుర్ని అత్తవారింటికి పంపగలడా! కొడుకుల చదువు ముగుస్తుందా!

తలదాచుకోటానికి ఇంటిని సమకూర్చుకోగలడా!

కొత్త ప్రభుత్వం వస్తే ఆరుకోట్ల ప్రజలకి రోటి, కపడా, ఓర్ మకాన్ వుంటుందని ఎంతో ఆశతో ఎదురు చూచిన వాళ్లలో తనొకడు. భార్య తిలకాన్ని వెంటపెట్టుకుని మరీ వెళ్లి వోటువేసివచ్చాడు. తనకే ఏమి మిగిలింది?! తను తిలకం ఎంతో జాగ్రత్తగా వేసుకున్న పథకం ప్రకారం మరో మూడు సంవత్సరాలకి కొడుకుల చదువు పూర్తి అవుతుంది. వాళ్ల బ్రతుకులు వాళ్లు బ్రతుకుతారు. ప్రావిడెంట్ ఫండ్, కూతురికి చివర్లో తనకు వచ్చే ఇన్సూరెన్స్‌లో తగినంత ఇల్లు కొనుక్కుని పెన్షన్ డబ్బుతో తను తన భార్య గుట్టుగా చివరి రోజులు వెళ్లబుచ్చాలని అనుకున్నారు.

ఇప్పుడంతా తర్రకిందులైపోయింది. తనకప్పుడే వృద్ధాప్యం వచ్చిందా? భవిష్యత్తుపై పెద్ద బండబడినట్లు రంగారావు కుప్పగా కూలిపోయాడు. రిటైర్ మెంట్‌లో రంగారావుకు వచ్చిన డబ్బు ఇంజనీర్ కొడుకు తీసికొని పోయాడు.

దిగులు పడకండి ట్రాన్స్‌పోర్టు బిజినెస్‌చేసి చెల్లిని కాపురానికి పంపుతాను.

మాచదువులు ముగిస్తాం, అంటూ లారీ కొనుక్కొనివచ్చి ఇంటిముందు నిలిపాడు. శ్రీహరి ప్రభుత్వం మారినా, నాయకులు మారినా, జనార్దన్ లాంటి వారికి రంగారావులాటి మరెందరి జీవితాల్లో ఏమార్పు రాలేదు— సామాన్యుడు సమస్యలు, సమస్యలుగానే మిగిలిపోయాయి.

ఎవరో వస్తారు? ఏమో చేస్తారన్నది వట్టిభ్రమ? ఏదిక్కు లేని వానికి ఆ దేవుడే దిక్కు. చివరికి కర్మ సిద్ధాంతంపై బ్రతుకును వదిలి జీవించటం నేర్చుకుంటున్న సమయంలో ఆంధ్రాలో అకస్మాత్తుగా రాజకీయ విప్లవం వచ్చింది. రాజకీయం రెండుగా చీలిపోయింది. అధికార దాహంతో నాయకులలో కొట్లాట మొదలైంది. నాయకులు ఆడుతున్న రాజకీయ చదరంగాన్ని ప్రజలు ప్రేక్షకుల్లా చూస్తుండిపోయారు.

* * *



అప్పు

"వదినగారూ? ఓ అయిదు లీటర్ల కిరసనాయిలు వుంటే అప్పిస్తారూ? మళ్లీ తిరిగి యిచ్చేస్తాను" అడిగింది పక్కింటి పార్వతమ్మ.

"అరెరె... కాస్త ముందు అడిగివుంటే యిచ్చేదాన్ని కదా? ఇప్పుడే మా కోడల్ని కాల్చేసానే" చెప్పింది తాయారు.

—వింద్య కుమారి (గాజువాక)

ఆరతికి కడుపులో సన్నగా మొదలైననొప్పి మామూలు నొప్పికాదని, అపెండిసైటిస్ కనుక వెంటనే ఆపరేషన్ చేయాలన్నారు. అప్పటికే రాత్రిచిక్కపడింది.

డాక్టర్లు వచ్చారు. ఎమర్జన్సీ ఆపరేషన్ చేస్తున్న సమయంలో, లైట్లు ఎవ్వరో ఆర్పేసినట్లు ఆరిపోయాయి.


కడుపులో చిటికెన వ్రేలంత వున్న అపెండిస్ తీసివేస్తున్న సమయంలో లైట్లు ఆరిపోవటంలో గుడ్డి వెలుతురులో ఆపరేషన్ చేశామనిపించారు. కరెంటు ఎందుకు ఫేలయింది! (మీకు తెలుసు)

ఆరతికి పూర్తిగా స్పృహరాలేదు. అయినా మనస్సు భర్తను చూడాలని పీకుతుంది. మూసుకుపోతున్న కళ్లను కాస్తతెరిచింది. తన కోరికను కళ్లతోనే విన్నవించుకుంది. అనిల్‌కు ఫోన్‌చేయాలని, లేదా టెలిగ్రాం ఇవ్వాలని తండ్రికొడుకులు తలాదిక్కుకు పరుగెత్తిపోయారు. పోస్టాఫీస్‌కు నిప్పంటించారు! ఎవ్వరు!(మీకు తెలుసు) పరుగెత్తిపోతున్న శ్రీహరితో బాబు బాబు తమ లారీని తగులబెట్టుతున్నారని ఎదురొచ్చిన డ్రైవర్ వగర్చుతూ చెప్పగా కొత్తలారీని రిజిష్టరు చేయించటానికి ఆర్.టి.వో ఆఫీసుకు తీసుకుపోయాడు.

లారీని ఇంకా ఇన్సూర్ చేయలేదని జ్ఞాపకం వచ్చిన శ్రీహరి ముఖం పాలిపోయింది.

ఆ?ఆ? అంటూ ఆవైపుకు పరుగెత్తాడు శ్రీహరి, అక్కడ నాయకుల ప్రేరణతో దౌర్జన్య కాండకు పూనుకున్న గూండాలను చెదరగొట్టుతున్న పోలీసులు గాలిలో తుపాకులు పేల్చారు.

శ్రీహరి కంటికి ఏమి కనుపించటంలేదు. తనలారి తగులబడిపోతుంది. అంటే తనకుటుంబ మంతా సజీవ దహనమై పోయినట్లే— మనస్సు భగ్గుమంటుంటే ముందుకు పరుగెత్తిపోతున్నాడు.



తుపాకి గుండు ఎదురొచ్చి తన రొమ్ము నుండి దూసుకుపోవడం శ్రీహరికే తెలియదు.

* * *

ఆ స్టేషన్‌లో రైలు కదిలింది. పెట్టెలో సామాను సర్దుతూంది సునీల. ఈ సారి నాలుగు నెలలకే బదిలీ వచ్చింది. ఈసారి ప్రమోషన్ రావటంతో బదిలీ వచ్చింది కనుక అంత చీకాకు లేదు. పైగా బదిలీలతో విసిగిపోయిన సునీల పిల్లల్ని అమ్మవాళ్లదగ్గర వుంచేసింది. కదలక ఒక దగ్గర వుండి చదువుకునే ఏర్పాట్లు చేసి తనే సమస్యను తీర్చుకుంది.

ఆ పెట్టెలోనే ఎక్కిన అనిల్ మనస్సంతా ఆరతిపైనే వుంది.

తనకు వుద్యోగం వచ్చింది మరో రాష్ట్రంలో, అందుకే సంతోషంగా వుంది. అమ్మవాళ్లకి తెలియకుడా ఆరతిని తనతో తీసుకుని వెళ్లాలని బయలుదేరాడు.

అనుకోకుండా ఆరతి తనను చూస్తే! నిన్ను తీసుకువెళ్లటానికి వచ్చాను. అంటే? తనను వుక్కిరి బిక్కిరి చేస్తుంది. ఆరతి ఇచ్చే సుఖాన్ని శాశ్వితం చేసుకోవాలి. ఇక ఎడబాటు వుండదు. ఆసుపత్రిలో ఆరతి చావు బతుకుల మధ్య వున్నదని తెలియని అనిల్ తీయని కలలు కనసాగాడు.

ఆ కంపార్ట్‌మెంటులో వున్న ప్రయాణికులలో హిందువులు, ముస్లింలు వున్నారు. అందరూ కలిసి రాజకీయాల గురించి మత కలహాల గురించి మాట్లాడుకుంటున్నారు.

నమాజుటైంకి ఒక ప్రక్కనచేరి భక్తులు నమాజు చేసుకుంటున్నారు.నారాయణా మహానుభావా అంటూ క్షణం క్షణం దేవున్ని స్మరిస్తూనే వున్నాడు ఆ ప్రక్కనే వున్న హిందువు మొన్న మొన్న జరిగిన మతకలహాలు ఎవ్వరు కల్పించినవి! ఎవ్వరు సృష్టించి అల్లకల్లోలం చేశారు!

సునీల భర్త జనార్దన్ చిత్రంగా చూస్తున్నాడు, ఈసారైనా ఒక వూళ్ళో మూడేళ్లు అయినావుంటారు? అని తెలుస్తుంది సునీల.

రైలు వూపందుకుంది. వేగం పుంజుకుంది. రైలు వంతెన పైనుంచి పోతుంటే వచ్చేశబ్దం తమాషాగా వుంది అని అనుకుంటూన్న సునీల కళ్లు భయంతో విచ్చుకున్నాయి. రైలు పట్టాలపైన లేదు, తూలి ఎగిరి వొరిగిపోతూంది...

ఎందరినో మోసుకుపోతున్న ఆ రైలుపట్టాలు పటు త్తప్పాయి!

ఆరైలు వంతెనదాటకుండా ఫిష్‌ప్లేట్లు తొలగించారు ఎవరు! రాజ్యం కోసం కాట్లాడుకుంటున్న స్వార్ధపరుల రాజకీయ చదరంగంలో ఆడుకున్న పావులు ప్రజలు?

ఎంతో నమ్మకంతో ప్రేమతో వోటువేసిన ఫాద్నే పోటుపొడిచింది రాక్షసరాజకీయం???

పూర్వం నాయకులు ముందుండి ప్రజలను నడిపించేవారు. అవసరమైతే ముందుగా వారి ప్రాణాలనే అర్పించేవాళ్లు— ప్రజలకోసం బతికి వారికోసం ప్రాణాలు ధారపోసిన వాళ్లే అసలైన సిసలైననాయకులు—

ఇప్పుడు తమ అధికారం కోసం స్వప్రయోజనాలకోసం— వారినే బలితీసుకుంటున్నారు.



## నిద్ర

తెలుగుపాఠం చెబుతున్న సదాశివం మాష్టారు వున్నట్టుండి— "నా క్లాసులో ఎవ్వరూ నిద్రపోడానికి వీల్లేదు" బల్లగుద్ది గట్టిగా అన్నారు.

"అబ్బ... మీరంత గట్టిగా బల్లగుద్ది అరిస్తే నిద్రేలా పడుతుంది సార్" విసుక్కున్నాడు వెనక బెంచీలోని విశ్వం.


—కె. రాధాకిషన్ రావు
(వకిరేకల్)

ఇలాంటి నాయకులు మనకు వద్దు అని తలుస్తున్న సమయంలోనే ఎలక్షన్లు వచ్చాయి. "బాబోయ్ ఎలక్షన్లు" అంటూ సామాన్యమానవుడు వొణికి పోతున్నాడు.

ఎందుకు!!

(ఎందుకో మీ అందరికి తెలుసు?) *

# హిప్నాటిజం



## ప్రొఫెసర్ నాగరాజు జవాబులు

**వి.దొరైస్వామి (వెల్లూరు)**

ప్ర:—మా యింటి ప్రక్కవున్న ఒక హిప్నాటిజం ప్రొఫెసర్ గారు హిప్నాటిజం ద్వారా ఒకరి పునర్జన్మని కనుక్కున్నారు. ఇది నిజమో అబద్ధమో ఎలా కనుక్కోవాలో చెప్పండి?

**జ:— హిప్నాటిజంలో ఉద్దండులైన ప్రామాణిక గ్రంథ కర్తలందరూ హిప్నాటిజం ద్వారా పునర్జన్మని చెప్పించటం 'ట్రాష్' అని తేల్చిచెప్పారు.**

**పి.రామనాథం (కాకినాడ)**

ప్ర:—పచ్చి మిరపకాయలు తినిపించటం— మంచు మీద సోఫాలో పడుకోబెట్టినట్లు పడుకోబెట్టటం యింతేగా హిప్నాటిజం!

**జ:—శాస్త్రీయ ప్రదర్శనల్లో ఇంద్రియాలకి సంబంధించిన గుణాల్ని నియంత్రించటానికి యిలాంటివి ప్రదర్శిస్తారు. హిప్నాటిజం అంటే యింతే అని మీరనుకుంటే చేయగలిగింది ఏమీ లేదు. అక్కడితో ఆగిపోతే అది ప్రదర్శన మాత్రమే అవుతుంది.**

**కె.వరవరరావు (బరంపురం)**

ప్ర:— మనదేశంలో చెప్పుకోదగ్గ గొప్ప హిప్నాటిస్ట్ ఎవరు?

**జ:— ప్రచారంలోనా? సామర్ధ్యంలోనా? గుర్తింపు లోనా?**

**అమ్మాయి (దొంకవలస)**

ప్ర:—నా బంగారు గొలుసు ఎక్కడో పోవటమో నేనే మరిచిపోవటమో జరిగింది. హిప్నాటిజం ఏమన్నా సాయం చేస్తుందా?

**జ:— హిప్నాటిజం మంత్రంకాదు. పోయిన పక్షంలో మీ ఒళ్ళో వచ్చి పడేట్లు యిది చేయలేదు. మీరు మరిచిపోయిన పక్షంలో కొంత సాయం చేయగలం.**

**ఉమాశంకర్ (హిప్నాటిస్ట్)**

ప్ర:— 'ట్రాన్స్'అంటే ఏమిటి నిర్దుష్టమైన అర్థం చెప్పండి?

**జ:— ఒక సమయంలో ఒక వ్యక్తి అనుభవించే 'హిప్నాసిస్' స్థితిని 'ట్రాన్స్' అంటారు. అప్పుడు అతగాడి ప్రవర్తనని 'ట్రాన్స్ బిహేవియర్' అంటారు. అది ఒకసారి మంచి యింకొకసారి మారుతుంది. మూడ్స్ దానిని ప్రభావితం చేస్తాయి. వ్యక్తికీ వ్యక్తికీ తేడా వుంటుంది కాబట్టే దీనిని సబ్జెక్టివ్ ఎక్స్‌పీరియన్స్ అంటారు.**

**ఉమాపతి (బొంబాయి)**

ప్ర:— హిప్నొటైజ్ చేసి ఒక అమ్మాయిని ముద్దు పెట్టుకోగలమా?

**జ:— గలం. ఆ అమ్మాయి మిమ్మల్ని యిష్టపడి అలా నటిస్తే.**

**ఆర్.ప్రసాద్ (కావలి)**

ప్ర:— నా స్నేహితులు పొట్టి ప్రసాద్ అని నన్ను గేలి చేస్తున్నారు. నేను హిప్నాటిజం ద్వారా పొడుగు పెరగ గలనా?

**జ:— మీ శరీర తత్వాన్ని బట్టి మీకు రావలసిన ఎదుగుదల దానంతటదే వస్తుంది. వ్యాపార ప్రకటనలు చూసి మోసపోవద్దు. ఈ విషయంలో హిప్నాటిజం మీకు సహాయం చేయలేదు.**

**సికిందర్ హిప్నాటిస్ట్ (కొత్తవలస)**

ప్ర:— నా మాటలు మాత్రమే మీరు వింటున్నారు... రెండు రెళ్ళ ఆరు..., రెండు రెళ్ళ ఆరు... యిప్పుడు చెప్పండి రెండు రెళ్ళు....?

**జ:— నాలుగు.** *